విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 28 అక్టోబరు 2024 8 పేజీలు

31న వీఐపీ బ్రేక్

దర్శనాలు రద్దు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : ఈనెల 31వ తేదిన తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం సందర్భంగా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందుకు సంబంధించి 30వ తేది బుధవారం తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోందినవంబరులో తిరుమలలో విశేష పర్వదినాలుతిరుమలలో నవంబరు నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. నవంబరు 1న కేదారగౌరీ వ్రతంనవంబరు 3న భగినీహస్త భోజనం, శ్రీ తిరుమలనంబి శాత్తుమొర నవంబరు 5న నాగుల చవితి, పెద్ద శేష వాహనం. నవంబరు 6న శ్రీ మనవాళ మహామునుల శాత్తుమొరనవంబరు 8న వార్షిక పుష్పయాగానికి అంకురార్పణనవంబరు 9న శ్రీ వారి పుష్పయాగం, అత్రి మహర్షి వర్ష తిరునక్షత్రం, పిళ్లైలోకాచార్య వర్ష తిరు నక్షత్రం, పోయిగైయాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, పూదత్తాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, వేదాంత దేశికుల శాత్తుమొర10న పేయాళ్వార్ వర్ష తిరు నక్షత్రంనవంబరు 11న శ్రీ యాజ్ఞవల్క్య జయంతి నవంబరు 12న ప్రబోధన ఏకాదశినవంబరు 13న కైశిక ద్వాదశి ఆస్థానం, చాతుర్మాస్య వ్రత సమాప్తినవంబరు 15న కార్తీక పౌర్ణమి28న ధన్వంతరి జయంతి 29న మాస శివరాత్రి.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై పోరాడుదాం

విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

విశాలాంధ్ర –తిరుపతి : అఖిల భారత విద్యార్థి సమైక్య తిరుపతి 17వ నగర మహాసభ ఆదివారం గంధమనేని శివయ్య భవన్ నందు జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ అధ్యక్షతన జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం వల్ల రాష్ట్రంలో చాలా విద్యా సంస్థలు మూతపడ్డాయని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రవేటికరించే జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని కోటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన ,బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలను 500 రూపాయలకు పెంచాలని, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న హాస్టల్ భవనాలను గుర్తించి... వెంటనే కొత్త భవనాలు నిర్మించాలన్నారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ ప్రీతి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నగర్ నాయకులు హరికృష్ణ, మోహన్, చంద్ర నాయక్, వెన్నెల, శృతి, మల్లికా, మీనాక్షి, రంజిత్,మంజునాథ్, గణేష్,అభిలాష్, సాగర్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర రెండవ మహాసభలను

జయప్రదం చేయండి

విశాలాంధ్ర – గంగాధర్ నెల్లూరు : నవంబర్ 10న విజయవాడలో జరిగే ఆయమ్మల రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయమ్మల వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయకుమారి పిలుపునిచ్చారు ఆదివారం నాడు జిల్లా ఆయమ్మల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఏఐటీయుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మల న్యాయపరమైన సమ స్యలు వెంటనే పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి వేత నాలు పెంచాలని వారికి గుర్తింపు కార్డులు యూనిఫామ్ అవసరమైన వస్తువులు వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు.

– వార్త 2వ పేజీలో

తిరుపతిలో కొనసాగుతున్న బాంబు కలకలం

– మూడు రోజులుగా బెదిరింపులు

– వార్త 2వ పేజీలో

జగన్‌ను జైలుకు పంపేందుకు కుట్ర

చంద్రబాబు కుట్రలో షర్మిల పావుగా మారారు

– మీడియా సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి

– వార్త 2వ పేజీలో

ప్రమాదకారి.... జాతీయ రహదారి

విశాలాంధ్ర–నాయుడు పేట:

నాయుడుపేట పట్టణానికి రెండు వైపులా జాతీయ రహదారులు అనుసంధానమై ఉండడంతో నాయుడుపేట పట్టణం ట్రాఫిక్ భూతం చేతిలో చిక్కి ఉంది. జాతీయ రహదారులపై ఇష్టానుసారంగా లారీలను పార్కింగ్ చేసి ఉంచడంతో హైవేపై ప్రయాణం ప్రమాదం అంచున ఉంది. ముఖ్యంగా చెన్నై నగరం నుంచి కలకత్తా నగరం వరకు ఉన్న గ్రాండ్ ట్రంకు రోడ్డు, ఐదవ నెంబరు జాతీయ రహదారి పక్కనే, దూర ప్రాంతాలకు వెళ్లే కంటైనర్ లారీలు ఇష్టం వచ్చినట్టు నిలిపి ఉంచుతున్నారు.

2

ప్రమాదం అంచున నేషనల్ హైవేపై ప్రయాణం - రోడ్డుకి ఇరువైపులా నిలిపిన భారీ వాహనాలతో పొంచి వున్న ప్రమాదం

ఊసే లేని ఆరులైన్ల జాతీయ రహదారి నిర్మాణం

జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలను పరిష్క రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి

(మొదటి పేజీ తరువాయి) చెన్నై నుంచి విజయవాడ వరకు ఈ జాతీయ రహదారి ఆరు వరుసల జాతీయ రహదారిగా మలచి ఉంది. ఇప్పటివరకు తడ నుంచి నెల్లూరు పట్టణం వరకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణం ఊసు గత ప్రభుత్వం గానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గానీ ఎత్తడం లేదు. నాలుగు వరుసల జాతీయ రహదారి తోనే ఈ ప్రాంత ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. తడ నుంచి నెల్లూరు పట్టణం వరకు ట్రాఫిక్ భారీ అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు జాతీయ రహదారి నిర్వహణ చేపట్టాల్సిన టెండర్ దారులు నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. డివైడర్లపై మొలిచిన గడ్డిని తినేందుకు డివైడర్ పైకి వెళ్లే గేదెలు, ఆవులను వాహనాలు ఢీకొని పలు ప్రమాదాలు ఈ ప్రాంతంలో జరిగి ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. తడ నుంచి నెల్లూరు వరకు ఆరు లైన్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని, ఈప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బాంబు కలకలం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి నగరంలోని పలు హోటళ్లకు వరుసగా బాంబు బెదిరింపులు వస్తున్నాయి. శుక్రవారం నుంచి మొదలైన బాంబు బెదిరింపులు ఆదివారం కూడా కొనసాగాయి.నగరంలోని రాజ్ పార్క్,పై వైశ్రాయ్ హోటళ్లకు ఆదివారం మరోసారి బెదిరింపులు వచ్చాయి.ఈ సారి హోటళ్లతో పాటు ఆలయాలకు సైతం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.వరదరాజస్వామి ఆలయంతో పాటు తాజ్,మానస్ సరోవర్, రినెట్స్, గోవింద్ హైట్స్, గ్రాండ్ రిడ్జ్, రాజ్ పార్క్, కెన్సెస్ హోటళ్లల్లో బాంబు పెట్టినట్లు జాఫర్ సాధిక్ పేరుతో ఈ మెయిల్స్ వచ్చినట్లు సమాచారం.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు హోటళ్లు, ఆలయాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎక్కడా బాంబు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.వరుస బాంబు బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో హై టెన్షన్ నెలకొంది. ఏ క్షణాన ఎక్కడ బాంబు పేలుతుందోనని నగరవాసులు భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తిరుపతి ఎయిర్ పోర్ట్‌కు ఈ నెలలో 5 బెదిరింపులు వచ్చాయి. ఇందులో నాలుగు ఈమెయిల్స్ కాగా ఒకటి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా బెదిరింపులు అందాయి. వీటిలో మూడింటిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ జయచంద్ర తెలిపారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ప్రముఖుల పర్యటనల సందర్భంగా ఇలాంటి ఈమెయిల్స్ వస్తుంటాయని ఆయన చెప్పారు.

తిరుపతి హోటళ్లకు మూడు రోజులుగా బెదిరింపులు: తిరుపతిలోని పలు హోటళ్లకు మూడు రోజులుగా బెదిరింపు ఈమెయిల్స్ వస్తున్నాయి. ఇందులో ఈస్ట్ 2, అలిపిరి 3, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 1 మొత్తం 6 బెదిరింపు ఈమెయిల్స్ అందాయి. మొత్తం మూడు ఈమెయిల్ ఐడీల నుంచి ఈ బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. వీటిలో రెండు నకిలీ బెదిరింపులుగా పోలీసులు గుర్తించారు. మిగతా వాటిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సిటీలోని తాజ్, మానస్ సరోవర్, రినెట్స్, గోవింద్ హైట్స్, గ్రాండ్ రిడ్జ్, రాజ్ పార్క్, కెన్సెస్ హోటళ్లకు మూడు రోజులుగా బెదిరింపులు వస్తూనే ఉన్నాయి.

జగన్‌ను జైలుకు పంపేందుకు కుట్ర

చంద్రబాబు కుట్రలో షర్మిల పావుగా మారారు

– మీడియా సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాజకీయాల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ యోధుడని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునేం దుకు సర్వం వదులుకున్న వ్యక్తి జగన్ అని అన్నారు.ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ అధిష్టానాన్ని సైతం వైఎస్ జగన్ ధిక్కరించారని చెప్పారు.కాంగ్రెస్ అధిష్టానం కుట్రతో తప్పుడు కేసులు పెట్టినా జగన్ వీరుడిలా పోరాడారని అన్నారు.చంద్రబాబు చేస్తున్న కుట్రలో వైఎస్ షర్మిల ప్రధాన పావుగా మారారని విమర్శలు గుప్పించారు. రాజకీయంగా సహాయం చేయలేదని జగన్‌పై షర్మిల లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు.జగన్‌ను సమూ లంగా సర్వనాశనం చేసేందుకు షర్మిళ కుట్ర చేస్తున్నారని మండిప డ్డారు.లక్షల కోట్లు సంపాదించిన చంద్రబాబు, చెల్లెలు,తమ్ముడికి ఎంత ఆస్తులు పంచారని ప్రశ్నించారు.రాజకీయ ప్రయోజనం కల్పించ నందునే షర్మిల కక్షపూరితంగా వ్యవహరిస్తోందనిభూమన విమర్శించారు.ఎన్నికల్లో జగన్‌కు వ్యతిరేకంగా పనిచేసిన షర్మిల ఇప్పుడు బెయిల్ రద్దు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.వైఎస్ విజయమ్మను అడ్డుపెట్టుకుని ఈడీ జప్తు చేసిన ఆస్తుల బదలాయింపునకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.జగన్‌కు షర్మిల చెల్లి కావడం ఆయన అభిమానులకు బాధగా ఉందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. షర్మిల పెళ్లి నాటికే ఆస్తుల పంపకాలు జరిగాయని, అయినా చెల్లి మీద ప్రేమతో జగన్ తన స్వార్జితమైన సాక్షి, జగతి పబ్లికేషన్ నుంచి 40 శాతం వాటా ఇచ్చేందుకు అంగీకరించారని చెప్పారు.తమ నాయకుడు వైఎస్ జగన్ ఎప్పటికీ తప్పు చేయడని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. షర్మిలను వైఎస్ కూతురుగా గౌరవిస్తామని, కానీ వైఎస్ కుటుంబ పరువుకు భంగం కలిగేలా వ్యవహరిస్తే అంగీకరించమన్నారు.రోజా మీడియా ముందుకు వచ్చి ఎందుకు ఏడుస్తున్నారంటూ ప్రశ్నించారు.జగన్ మీద పంతం పట్టి మెట్టినిళ్లు అంటూ తెలంగాణలో రాజకీయ పార్టీ పెట్టిన షర్మిల మాయ మాటలను ఎవరూ నమ్మలేదని,ఇప్పుడు ఏపీలో ఎందుకు వచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షర్మిల రాసే లేఖలు టీడీపీకి ఎలా వెళ్తున్నాయని ప్రశ్నించారు.వైఎస్ కుటుంబంలో ఒంటరైన షర్మిళ,కాంగ్రెస్ పార్టీలోను ఒంటరేనని ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని భూమన ధ్వజమెత్తారు.నెలకో సంఘటనను తెరపైకి తెచ్చి చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.మొదటి నెల రిషికొండ ప్యాలెస్,తర్వాత ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రాలు, కాందబరి హీరోయిన్ వ్యవహారం, ఆ తర్వాతి నెల తిరుమల లడ్డూలో కల్తీ వ్యవహారం, ఇప్పుడు జగన్, షర్మిళ మధ్య ఆస్తుల వివాదాన్ని వాడుకుంటోందని వివరించారు. వైసీపీ హయాంలో ప్రజల కోసం రూపొందించిన మ్యానిఫెస్టోలో 98 శాతానికి పైగా హామీలను జగన్ పూర్తి చేశారని, రాష్ట్రంలోని 60 శాతం బడుగు బలహీన వర్గాల వారికి 3.5 లక్షల కోట్లను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ప్రగతి సేవాసంస్థ అద్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పొనకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొనకా మల్లికార్జునరెడ్డి దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడు తూ ప్రతినెలా పేదలకు సరుకులు అందజేస్తున్నామన్నారు.సేవా కార్యక్రమాలకు దాతలు చేయూత అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, కాటూరి శ్రీనివాసులు. మురళినాయుడు , ప్రభాకర్ , దయాకర్ , రామకృష్ణ , రాము , నాగరాజు , విజయ్ , చిరంజీవి పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపికి అండ ఎమ్మెల్యే తామస్

విశాలాంధ్ర– పెనుమూరు: మండల కేంద్రంలోని పెనుమూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సభ్యత నమోదు కార్యక్రమంలో కార్యకర్తలే టిడిపికి అండని జీడి నెల్లూరు ఎమ్మెల్యే వీఎం థామస్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నాయకుల దగ్గర కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ముఖ్యం అని అన్నారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఎటువంటి సమస్యలు ఉన్న తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు. మరో మాజీ ఎంపీపీ షణ్ముఖ వర్మ, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు. మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మనోహర్ రెడ్డి సతీష్ రెడ్డి భాస్కర్ నాయుడు. మాజీ ఎంపీటీసీ సలాం. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న ఐరాల జెడ్పీటీసి సుచిత్ర

– టిడిపి సభ్యత్వం తీసుకున్న జెడ్పిటిసి

విశాలాంధ్ర– చిత్తూరు: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండల జెడ్పిటీసి సుచిత్ర తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఐరాల మండలం, కలికిరిపల్లె గ్రామంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐరాల మండల జెడ్పిటీసి సుచిత్ర స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మురళీమోహన్ సమక్షంలో లక్ష రూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వంను తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సుచిత్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మాజీ జెడ్పిటీసి లత మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర – చంద్రగిరి: తిరుపతి–చంద్రగిరి రైల్వే స్టేషన్ మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైల్వే ఎస్సై ప్రవీణ్ కుమార్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి సుమారు 8గంటల ప్రాంతంలో కెఎం నం.98/1–3 పోస్టులు, తిరుపతి చంద్రగిరి రైల్వే స్టేషన్ మధ్య ఒక గుర్తుతెలియని వ్యక్తి వయస్సు సుమారు 45–50 సం..లు వుండి ఆత్మహత్య చేసుకునిగాని, లేదా రైలు ప్రమాదం వలన గాని చనిపోయి వున్నట్లు తెలిపారు. మృతునివద్ద అతని ఆచూకీ తెలిపే ఎలాంటి ఆధారాలు నలభించలేదని మృతుడు బ్లూ కలర్ ఫుల్ షర్ట్, లోపల వివిధ రకాల బనియన్లు, రెండు రకాల షార్టులు ధరించి చూడడానికి సంచారి/దేశదిమ్మరి లాగా వున్నట్లు ఆర్పీ ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. చిత్తూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఆచూకీ కనుగొన్న వారు దయచేసి 9440416642 9494228854 నంబర్లకు తెలియజేసి దర్యాప్తుకు సహకరించాలని కోరారు.

టిడిపి సభ్యత్వానికి 100 రూపాయలు చెల్లించి

ఐదు లక్షల బీమా సౌకర్యం పొందండి

– టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష!

విశాలాంధ్ర – పుంగనూరు:– తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో పట్టణ టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో స్థానిక ఆయన కార్యాలయం నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం రోజున ప్రారంభించడం జరిగింది అనేక మంది టిడిపి కార్యకర్తలు స్వచ్ఛందంగా స్థానికులు వంద రూపాయల సభ్యత్వ రుసుము చెల్లించి టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ మనదేశంలోనే ఎక్కడ కార్యకర్తల సంక్షేమా నిధి ఏ పార్టీ వారు కూడా ఏర్పాటు చేయలేదన్నారు మా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం మా యువ నాయకులు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అందులో భాగంగానే 100 రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం పొందిన వారందరికీ ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు రానున్న రోజుల్లో కార్యకర్తకు ఏ ఇబ్బంది కలిగిన వారికి పార్టీ అండగా నిలవడానికి ఈ బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం చేసుకోవడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది టిడిపి సభ్యత్వంతోనే అనేకమంది జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆయన పేర్కొన్నారు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

విశాలాంధ్ర –గూడూరు : గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సత్య సాయి స్పిరిచ్చువల్ అండ్ సొసైటీ వారి అధ్వర్యంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ,కుమ్మరి వీధిలోని ప్రేమ సుధ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడు తూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత , సేవా దృక్పధాన్ని ఆలవరచు కో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాపుగంటి వెంకట సుబ్బయ్య , సోల్లేటి తిరుపాలయ్య , ఎస్.వి.ఎల్ సురేష్ బాబు , ఆనంద్ బాబు , మల్లికార్జున , అరుణ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్‌చేయాలి : సిపిఎం

విశాలాంధ్ర –తిరుపతి : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తారకరామా స్టేడియం నందు కార్తీక్ మ్యూజిక్ కాన్సర్టుకి హాజరైన ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులపై అకారణంగా దాడి చేసిన కానిస్టేబుల్ రవి నాయక్ ఇతర ముగ్గురు కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. 26వ తేదీన స్టేడియం వద్ద యూనివర్సిటీకి చెందిన నరేంద్ర, వీరేష్ అనే విద్యార్థులు అక్కడ జరిగే మ్యూజిక్ కార్యక్రమాన్ని తిలకించడానికి వెళ్లారు. రాత్రి 7 గంటల సమయంలో అక్కడ డ్యూటీలో ఉన్న స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్లు ఇద్దరు విద్యార్థులను ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టి గాయపరిచారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఎటువంటి నేరం చేయని ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులపై దాడి చేసిన కానిస్టేబుల్లను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీ గారికి సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. అసాంఘిక శక్తులను నిలువరించలేని పోలీసులు ఒక బాధ్యత కలిగిన విద్యార్థి సంఘంలో నాయకులని తెలిసి కూడా మద్యం షాపులను విద్యాసంస్థల వద్ద వద్దని నిరసన కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని అక్కస్సుతో ఈ పోలీసులు ఈ రకంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. గాయపడిన విద్యార్థులను దయ ఆసుపత్రిలో ఎస్ఎఫ్ఐ నాయకులు చేర్పించి వైద్యం చేయించడం జరిగింది. జిల్లాలో చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన పోలీసులపై ఎస్పీ గారు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం శోచనీయం. ఈ పోలీసు దౌర్జన్య కాండను రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాము. వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే విద్యార్థులు నిర్వహించే పోరాట కార్యక్రమాలకి సిపిఎం మద్దతిస్తుందని తెలియజేస్తున్నాము.

అనుమతులు లేకుండా...

టాపాసుల దుకాణాలు పెట్టొద్దు

- టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలి
- సీఐ సుబ్బరామిరెడ్డి

విశాలాంధ్ర – చంద్రగిరి: నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా అక్ర మంగా టపాసులు దుకాణాలు పెట్టకూడదని చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా టపాసులు విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు జాగ్రత్తగా పాటించాలని దీపావళి పర్వదినాన టపా సులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్త తీసు కోవాలని అన్నారు, టపాసులు కాల్చేట ప్పుడు చిన్నపిల్లలు దూరంగా వుంచాలని వీలైనంతవరకు కాటన్ దుస్తులను ధరించి జాగ్రత్తలు తీసుకో వాలని హెచ్చరించారు. ఆనందంగా జరుపుకునే పండుగను ఆందోళనకరంగా మార్చ కూడదన్నారు. తారా చువ్వ లాంటి ప్రమాదకర టపాసులను పేల్చేటప్పుడు పొరబాటున అవి ఇళ్లల్లోకి చొరబడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే 100 నెంబర్ ద్వారా పోలీసు లకు సమాచారం అందించాలన్నారు. మండలంలో టపాసులు విక్రయించే వ్యక్తులు రెవెన్యూ అధికారులు, పోలీసుల, పంచాయతీ అధికారులు, అనుమతులు లేకుండా దుకాణాలు పెట్ట కూడదన్నారు. దుకాణాలు ఏర్పాటుచే స్థలములో ప్రమాదాలకు తావు లేకుండా ప్రభుత్వం వెల్లడించిన భద్రత ప్రమాణాలు పాటిస్తూ విక్రయిం చాలన్నారు సూచించారు. బహిరంగ ప్రదేశాలను నిర్ణిత కొలతల మేరకు ప్రత్యేక దుకాణం ఏర్పాటు చేసుకొని నిబంధనలు పక్కాగా పాటించాల న్నారు, నీరు ఇసుక తదితర అగ్ని నిరోధక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయదారుల దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన దుకాణాలదారులు మాత్రమే టపాసులు విక్రయించాలన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టపాకాయల విక్రయదారులకు పలు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం స్టేషన్ ఆవరణలో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు.

తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర – గంగవరం : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్పూర్తిగాతీసుకొని అందరం తెలుగు భాష సంస్కృతుల వికాసానికి కృషి తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి కృషి చేద్దాం!. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్పూర్తిగా తీసుకొని అందరం తెలుగు భాష సంస్కృతుల వికాసానికి కృషి ల చేద్దామని ఆచార్య కిరణ్ క్రాంతీ చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం కళామందిరంలో జరిగిన తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి పుష్కరోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముట్లాడుతూ... విద్యార్థులలో విలువలు పెంపొందించడానికి సాహిత్యాన్ని చదివించడమే మార్గమన్నారు. శతావధాని ఆముదాల మురళి మాట్లాడుతూ... పిల్లలకు సంపదనందించడం కంటే సంస్కారాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. పద్యాలు, కథలు, సాహిత్యము సంస్కారాన్ని నేర్పుతాయన్నారు . తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 12 సంవత్సరాలుగా తెలుగు భాష, సాహిత్యాల పరిరక్షణకు నిరంతరం కృషి చేయడం అభినందనీయమ న్నారు. లక్షన్నర పుస్తకాలు పంచిపెట్టడం సామాన్య విషయం కాదన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పద్య పోటీలలో వందకు పైగా పద్యాలు చెప్పిన 62 మంది పిల్లలకు బహుమతులు అందించడంతో బాటు కె.శ్రీధర్ బాబు, ఎస్. శివకుమారి, ప్రశాంతి,రూపాదేవి, పద్మజ, గంగాధరం, ఖిజరాన్, యాసీన్ షరీఫ్, రెడ్డెమ్మ,షబానా, అనిత, మిట్టాలక్ష్మిలకు సంస్థ అధ్యక్ష కార్యదర్శులుపి. తులసినాథం నాయుడు పుష్పలు పుష్కరోత్సవ పురస్కారాలుఅందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి, పలమనేరు బాలాజీ,మాధవ్,వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, బాలసుందరం, మురళి, రేణుక,జొన్న విత్తుల దాము, ధనంజయ, భేరివాణి , బుజ్జమ్మ, విజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండ తెలుగుదేశం పార్టీ జెండా

అట్టహాసంగా ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర – చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు చంద్రగిరి శాసనసభ్యులు పులి వర్తినాని ఆదేశాలుతో చంద్రగిరి లో తెలుగు తమ్ముళ్లు శనివారం అట్టహాసంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు కార్యకర్తలు క్యూ కట్టి సభ్యత్వం నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు చెక్కు చెదరకపోవడం మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని ప్రకటించిన లగ్నం, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీని క్రమశిక్షణతో నడిపించడమే కారణమన్నారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న కేడర్ దేశంలో ఏ పార్టీకి లేదని గంటాపదంగా చెపుతున్నామన్నారు. 100 రూపాయలు కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే ఇదివరకు రెండు లక్షలు ఉన్న ఇన్సూరెన్స్ 5 లక్షల పెంచడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితి గల సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు మీ కుటుంబ సభ్యుల అవసరాల కోసం వస్తుందని తెలిపారు. శాశ్వత సభ్యత్వాన్ని ప్రవేశ పెడుతూ దానిని లక్ష రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు తాము ఉన్నచోట నుంచి మొబైల్ కంప్యూటర్ ట్యాబ్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చున్నారు. వాట్సాప్ టెలిగ్రామ్ మన టిడిపి యాప్ ల ద్వారా కూడా కొత్త సభ్యత్వం తీసుకోవచ్చని పాత సభ్యత్వం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు 100 చెల్లించి సభ్యత్వం తీసుకున్నారు. మనమంతా మన పార్టీ కోసం విశేషంగా కృషిచేసి సభ్యత్వ నమోదులో మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపి గెలిచిన నెలలలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శాసనసభ్యులు పులివర్తి నాని కృషిని అధిష్టానం గుర్తించేలా చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, మొక్కల కుమార్ రాజా రెడ్డి, ఈశ్వర వాక శివ కోటీశ్వర్ రెడ్డి, షేక్ గౌస్ బాషా, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, దుబాసి రామ్మూర్తి, ప్రవీణ్ రాయల్, బొందు రఘునాథ రెడ్డి, సక్కూరు ధనంజయ రెడ్డి, మానికొండ కన్నయ్య నాయుడు, మునిరత్నం రాయల్, నాగరాజు నాయుడు, బీగాల మహేష్ రాయల్, గురుమూర్తి రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు హెల్పింగ్ హాండ్ ప్రతినెలా తమవంతు సేవలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని నగరి స్ట్రీట్ నందు ప్రత్యేక ప్రతిభావంతులకు హెల్పింగ్ హాండ్ సంస్థ ప్రతినెల తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. సేవా కార్యక్రమాలలో భాగంగా హెల్పింగ్ హాండ్ సంస్థ ఆదివారం 155 వ నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వన్ టౌన్ సిఐ గోపి పాల్గొన్ని ప్రత్యేక ప్రతిభావంతులకు వృద్ధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్ సంస్థ గత 155 నెలలుగా పేదలకు తల వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందన దగ్గర విషయం అన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో తమను కూడా భాగస్వాములు చేసుకొని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష, తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఢిల్లీ బాబు, బాబా ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని ప్రవచనాలే భారత రాజ్యాంగంలో కీలకం

విశాలాంధ్ర-పాకాల: భారత రాజ్యాంగం ఏర్పాటులో బుద్ధుని ప్రవచనాలు కీలకంగా ఉన్నాయని చిత్తూరుకు చెందిన ప్రముఖ బౌద్ధ మతస్థుడు సోమరాజు తెలిపారు. ఆదివారం స్థానిక పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్ర బాబు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం లో బౌద్ధ ధర్మాలు ఏ విధంగా తీసుకొనబడినవి అనేఅంశం పైన చిత్తూరు నుంచి విచ్చేసిన సోమరాజు ప్రసంగించారు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, బుద్ధుని బోధనల సారాంశమే నన్నారు. నేడు ప్రపంచమంతా సమాజానికి ఉపయోగపడే బుద్ధుని యొక్క ప్రవచనాలను వింటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య, సుధాకర్, జ్యోతి వెంకటరత్నం, ఆనంద్, ఆది కేసులు, మధు, నరసింహులు, రాజేంద్రుడు, ప్రభాకర్, ప్రభు, వెంకటేష్, శంకర్, ప్రభాకర్, మదన, ఆంజనేయులు, పార్థసారథి, కృష్ణమూర్తి, గంగయ్య, దామోదర్, రవీంద్రబాబు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండపై తరగని భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం కొండ దినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటకలో నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితులు గంగమ్మకు అభిషేకము అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రగతి సంస్థ ముందడుగు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రగతి సంస్థ ముందడుగు వేస్తుందని ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి, నారాయణ తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎర్రం రెడ్డి గారి పల్లెలో నివాసం ఉంటున్నటువంటి నిరుపేద కుటుంబానికి చెందిన 9వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాల బాలికకు అదే గ్రామానికి చెందిన 31 సంవత్సరాల అబ్బాయికి బాల్య వివాహం జరిపించారు. గ్రామంలోని ఏఎన్ఎం, మహిళా పోలీస్ యొక్క సమాచారంతో ప్రగతి సంస్థ ఎంసిఓ ప్రభాకర చొరవతో ప్రగతి సంస్థ సిబ్బంది ఎర్రం రెడ్డి గారి పల్లెలోని బాలిక నివాసం వద్దకు చేరుకుని బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్లో అబ్బాయి పైన కేసు నమోదు చేయడానికి వారి కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో అబ్బాయికి, అమ్మాయి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ ఇలాంటి చట్ట విరుద్ధమైన వివాహం చేసుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని అబ్బాయి కుటుంబ సభ్యులను మందలించారు. గ్రామం చుట్టుపక్కల బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాలికకు 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఎటువంటి హాని జరగకుండా ఉంటుందని గ్రామ పెద్దలు బాధ్యత తీసుకుంటున్నట్లు అందరి సమక్షంలో లిఖితపూర్వకంగా గ్రామ పెద్దల నుండి హామీ పత్రం తీసుకున్నాము. ఈ సందర్భంగా బాలిక చదువు మధ్యలో ఆగిపోకూడదని ఉద్దేశంతో ప్రగతి సంస్థ వ్యక్తిగత చొరవ తీసుకుని బాలికను దగ్గరలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి, నారాయణ, ఎంసిఓస్ ప్రభాకర, జయలక్ష్మి, శిరీష, సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్స్ రామయ్య, మధు కుమార్, వెంకటరత్నం పాల్గొన్నారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ధ్యానం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాఘవేంద్రరావు అన్నారు. శ్రీకాళహస్తి పట్నంలోని బహదూర్ పేట పాత పోస్ట్ ఆఫీస్ పక్కన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ ధ్యాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ నాయుడుపేట రాఘవేంద్రరావు, సంస్థ చైర్మన్ సుబ్బారావు చేతుల మీదుగా ఆదివారం ధ్యాన కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడున్న కాలక్రమేనా పిల్లలు, పెద్దలు అధిక ఒత్తిడితో గురవుతున్నారు. దీనికి విరుగుడు ధ్యానమే, ప్రతి ఒక్కరూ ధ్యానం ద్వారానే మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుచ్చని తెలిపారు. అలాగే ధ్యానం సకల రోగ నివారిణి, ధ్యానం సకల భోగ కరణి, ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని, ధ్యానం అంటే అనాపానసతి అంటే శ్వాస మీద ధ్యాస అని అర్థమని తెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు ఇక్కడ ఉచితంగా ధ్యానం నేర్పిస్తారని, కావున ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

భక్తులు, టెండరుదారుల మధ్య ఘర్షణ: సద్దుమణిగించిన ఈవో

విశాలాంధ్ర-చౌడేపల్లి: భక్తులు టెండర్ల తారల మధ్య ఘర్షణ జరగగా ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సద్దుమణిగించారు అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఒడిసి వంకపల్లికి చెందిన ఆర్మీ ఉద్యోగి సురేష్ రెడ్డి హరినాథ్ రెడ్డి జానీలు శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ దర్శనార్థం వచ్చారు పెద్ద భోగం విషయంలో భక్తులు టెండర్దారులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది విషయం తెలుసుకున్న ఈవో ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకి సర్ది చెప్పారు సంతృప్తి చెందిన భక్తులు వెనుతిరిగారు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల చేసి ఆలయ ధర్మమని వారికి ఎలాంటి ఆటంకం కలిగించరాదని ఆయన టెండర్దారులకు సూచించారు భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే టెండర్ను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-కోట: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్నినిర్వహించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం వారి సహకారంతో ఈవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారామ్ నాయుడు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులు భావన, రచన ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 180 మందికి పరీక్షలను నిర్వహించి 100 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 60 మందికి కంటిఅద్దాలు, 20మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కె.వీక్ష పాఠశాలలో 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే'

విశాలాంధ్ర-తిరుపతి: ఆర్.కె.వీక్ష పాఠశాల నందు 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే' అనే పాటకు వండర్ బుక్ ఆఫ్ రికార్డు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సామూహిక కోలాట నుత్యం అన్నమయ్య డాన్స్ అకాడమీ డాక్టర్. శ్రీరామ్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో ని విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గోని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తి పాట అన్నమయ్య కీర్తనకు ఈ రూపంలో 2024వ సంవత్సరలో 2024 మందితో నవంబరు 10వ తేదిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నందు శ్రీ జ్ఞానప్రధ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం జరుగుతుం దని వీక్ష స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్. తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. దీనికి సంభందించిన పాటను ప్రతి ఒక్కరు నేర్చుకొని ఈ చక్కటి సదా అవకాశాన్ని 6 నుండి 60 సంవత్సరముల మధ్య వయస్కులు పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సొంత చేసుకోవలసిందిగా వీక్ష స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్. తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, హెడ్మిమిసెస్ ఆర్.కె.విమల, రవిచంద్ర బాబు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన 9603050414 సంప్రదించి తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

లోకేషావు ఫైల్‌ఫోటో

విశాలాంధ్ర-కార్వేటినగరం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్.ఐ రాజ్కుమార్ కథనం మేరకు వివరాలిలా... పుత్తూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గంజి లోకేషారావు తన సొంత పనుల నిమిత్తం స్నేహితునితో కలసి ద్విచక్ర వాహనంలో కార్వేటినగరానికి వస్తూ రోడ్డుపై వాహనానికి అడ్డంగా కుక్క రావడంతో తప్పించ బోయి ఆకస్మికంగా బ్రేకు వేయడంతో వాహనంలో వెనుక కూర్చున గంజి లోకేశ్రవు అదుతప్పి రోడ్డుపై పడటంతో అతనికి తలపై తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం అమరా ఆస్పత్రికి తరలించారు. అయితే శనివారం రాత్రి మెరుగైన వైద్యం కోసం చెన్నై జీహెచ్ఎస్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

15 కేజీల గంజాయి స్వాధీనం ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని వీర్ణమల పంచాయతీకి చెందిన గురుకుల మడుగు గ్రామంలో నివసిస్తున్న కన్నయ్యరామ్ కుమారుడు కృష్ణయ్య అనే వ్యక్తి వద్ద ఉన్న సుమారు 15 కేజీల పచ్చి గంజాయి ఆకులు అదేవిధంగా సుమారు నాలుగు వందల గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని అతనికి అదుపులోకి తీసుకోవడం జరిగిందన రామకుప్పం ఇంచార్జ్ ఎస్ ఐ నరేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తు సమాచారం తో మండల పరిధిలో కొంత మంది గంజాయి పంట సాగు చేస్తున్నారని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతే కఠిన చర్యలు తీసుకుంటామని నిషేధిత గంజాయి నిల్వ ఉంచిన మాదక ద్రవ్యాలను విక్రయాలు జరిపిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో ఏఎస్ఐ రెడ్డి శేఖర్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే పార్టీకి ముఖ్యం

విశాలాంధ్ర-పాలసముద్రం: కార్యకర్తల సంక్షేమమే టిడిపి పార్టీకి ముఖ్యం అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు ఆదివారం నాడు పాలసముద్రం మండల టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడుతో కలిసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి ఒక్కరు వంద రూపాయలు కట్టి పార్టీ సభ్యత్వ నమోదు తీసుకుంటే వారికి 5 లక్షల రూపాయలు వరకు భీమ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. ఇదివరకు రెండు లక్షల రూపాయలు మాత్రమే ఉండేదని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ పార్టీ కార్యకర్తల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 5 లక్షల రూపాయల వరకు పెంచిన ఘనత కూడా మన టిడిపి పార్టీదని అన్నారు తరువాత పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వాసు నాయుడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్ నాయకులు రవి నాయుడు తంగరాజ్ బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ లో ఘనంగా ఆయుధపూజ

విద్యుత్ యంత్రాలు వాహనాలకు పూజలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి విద్యుత్తు సబ్ స్టేషన్ లో విద్యుత్ అధికారులు సిబ్బంది ఆదివారం ఘనంగా ఆయుధపూజ నిర్వహించి విద్యుత్ యంత్రాలు వాహనాలకు పూజలు చేశారు. విజయదశమి దుర్గాదేవి ఆశీస్సులకై ఏపిఎస్పీడిసిఎల్ చంద్రగిరి సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ యంత్రాలకు, వాహనాలకు ఆయుధపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ డివిజన్ రూరల్ కార్యాలయంలో, అర్బన్ కార్యాలయ ఆవరణలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో వేధికలను ఆలకరించి, దుర్గాదేవి అమ్మవారి చిత్రపటాలను ఏర్పాటు చేశారు. అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, యంత్ర పరికరాలకు, వాహనాలకు ఆయుధపూజలు చేశారు. ఆయుధపూజ నేపథ్యంలో అతిధులకు ఆల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ ఆయుధపూజకు టిడిపి మండల ఆధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు. సీనియర్ నాయకుడు మొక్కల కుమార్ రాజారెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, టిడిపి చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గౌష్ భాషా, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, తొండవాడ గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతిరెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్ హాజరుకాగా ఈఈ వాసురెడ్డి, ఏడిఈ శేషాద్రి రెడ్డి, ఏఈ నాగరాజ, ఏఈ వెంకటరమణ అతిధులకు ఆతిధ్యమిచ్చారు. హాజరైన అతిధులు అధికారులు కు దుశ్శాలవాలు కప్పి సన్మానించారు.

స్థల వివాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని కారూరులో ఓ స్థల వివాదంలో ముగ్గురు గాయాలు పాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. తడ ఎస్సై కొండప్పనాయుడు సమాచారం మేరకు కారూరు గ్రామం లో నివసిస్తున్న ఆంభాక్కం చంద్రన్, ఆంభాక్కం బాబు అన్నదమ్ములు కాగా గ్రామం లోని ఆంభాక్కం చంద్రన్ ఇంటి స్థలం వద్ద గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతుండగా ఆదివారం బాబు వివాధ స్థలం వద్ద ప్రహరీగోడ కట్టుటకు మార్కింగ్ చేస్తుండగా అన్న చంద్రన్ వివాదం గా వున్న స్థలం లో గోడ కట్ట వద్దని ఇద్దరు భాగాలు పంచుకున్న తరువాత కట్టండి అని తెలపడం తో బాబు మరియు కార్తిక్,పోర్కడ ,కన్నన్ అనే నలుగురు గెడ్డపార కర్రలతో వచ్చి చంద్రన్,అతని భార్య వలర్ మధి,చెల్లెలు సుమతీ లను రక్త గాయాలు పరిచినట్లు తడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేదోళ్లందరూ సీఎం చంద్రబాబు వెంటే

టిడిపి నాయకుడు అన్నా రెడ్డి రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్రంలో పేదోళ్లందరూ సీఎం చంద్రబాబు వెంట ఉన్నారని టిడిపి నాయకుడు అన్నా రెడ్డి రమేష్ రెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి వైపై రాష్ట్ర ప్రజలు మొగ్గు చూపారని, ఇందుకు నిదర్శనమే రాష్ట్రములో కేవలం 11 ఎమ్మెల్యే సీట్లకు పరిమితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి 4 నెలలకు ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇంకా నాలుగున్నర సంవత్సరంలో పోలవరం, రాష్ట్ర రాజధాని, రాజధానిలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో నిరుద్యోగ యువత యువకులకు 20 లక్షల ఉద్యోగాలు వచ్చేలాపనిచేస్తున్నారని వివరించారు. 74 వయసులో 20 సంవత్సరాల యువకుడిలా పనిచేస్తున్నారని అన్నారు అన్ని దేశాలు అమరావతి వైపే చూస్తున్నాయని అన్నారు. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు అని వివరించారు. 2029 లో కూడా అధికారంలోకి కూటమి ప్రభుత్వం రావడం తథ్యమని జోష్యం చెప్పారు. దీపావళి పండుగ సందర్భంగా ఉచితంగా గ్యాస్ సిలిండర్ అందించడం సంతోషదాయకమన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రజలంతా సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

మహిళలను దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి: సాటి మనిషికి జరుగుతున్న అన్యాయంను ప్రశ్నించిన తమపై నోటికోచ్చినట్లు దుర్భాషలాడిన ఆర్టీసి సూపర్వైజర్ కాకి కృష్ణయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వడమాలపేట మండలం ఎస్వీపురంకు చెందిన దళిత మహిళలు హేమావతి డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెసక్లబ్లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొద్ది రోజులకు మునుపు ఓ సమస్యపై ఏర్పేడు పోలీస్ స్టేషన్కు వెళితే అక్కడ కాకి కృష్ణయ్య వలన ఇబ్బందులు ఎదుర్కోంటున్న ఓ రైతు తమ వద్దకు వచ్చి ఆయన పడుతున్న భాదను వివరించడంతో కాకి కృష్ణయ్యను ప్రశ్నించిన దానికి ఆయన మహిళలు అని చూడకుండా దుర్భాషలాడుతూ ఓ డ్రైవర్ భార్య అని, నీ భర్తను ఉద్యోగం నుండి తొలగిస్తానని బెదిరించాడని వాపోయారు. ఇతనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, మణేమ్మ, మంజుల, నాగేశ్వరీ, ముని వెంకటరమణ పాల్గొన్నారు.

వైకాపా పేరును శవాల రాజకీయాల పార్టీగా మార్చుకోండి...!

- తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాసారపు సుబ్బయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసిపి చేసే శవ రాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాసారపు సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో స్వర్ణముఖినది నుంచి నిత్యం వందలాది లారీల ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకున్నారని, ఆ సమయంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని, అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధు కుటుంబ సభ్యులే అక్రమ ఇసుక వ్యాపారం చేసి కోట్లు రూపాయలు సంపాదించారని, అధికారం పోయాక శవ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మీ శవ రాజకీయాలు జనం నమ్మే స్థితిలో లేరని సుబ్బయ్య అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏది జరిగినా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి అంటగట్టడం బాధాకరమని. వైసీపీ నేతలు శవ రాజకీయాలు మానుకోక పోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు" అని అన్నారు. శ్రీకాళహస్తి మండలం దొమ్మరపాళెం వద్ద ఈ నెల 23వ తేదీ బుధవారం రాత్రి ఇసుక ట్రాక్టరు ఢీకొని... తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన కంచి రాజేంద్ర, ఆయన కుమారుడు చైతన్య దుర్మరణం చెందితే... ఈ దుర్ఘటనకు వైసీపీ నేతలు ఎమ్మెల్యేను బాధ్యుని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ దుర్ఘటన పట్ల తెలుగుదేశం పార్టీ చింతిస్తోందన్నారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సాయం చేశారన్నారు. అంతేగాకుండా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం, ఎకరా భూమి ఇచ్చేటట్లు, పిల్లలను చదివించే భాధ్యత తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారని సుబ్బయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. దొమ్మరపాళెం వద్ద ప్రమాదానికి కారణమైన ట్రాక్టరు వైసీపీ వారిదేనన్నారు. ఈ విషయం వారు తెలుసుకోవాలని సుబ్బయ్య హితవు పలికారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యానికి మారుపేరైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి నేడు నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో ఇసుక ట్రాక్టర్లతో ఎన్ని ప్రమాదాలు జరిగాయో ఆయనకు తెలియదా అని మాసారపు సుబ్బయ్య ప్రశ్నించారు. దొమ్మరపాళెం, శ్రీకాళహస్తిలో తొట్టంబేడు, బియ్యపు మధు అనుచరులు చేసిన హత్యలు గురించి అందరికీ తెలుసన్నారు. అలాంటి వ్యక్తి నేడు బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. దశాబ్ద కాలం కిందట ఏర్పేడు పోలీసు స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదాన్ని కూడా ప్రస్తుత ఎమ్మెల్యే భాద్యుడంటూ బియ్యపు ఆరోపణలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. బొజ్జల కుటుంబం ఎపుడూ శాంతి కోరుకుంటుందన్నారు. ఈ విషయం శ్రీకాళహస్తి ప్రజలు అందరికీ తెలుసన్నారు. ప్రచారం కోసం బియ్యపు మధు, ఆయన అనుచరులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని సుబ్బయ్య హితవు పలికారు. లేదంటే ప్రజలే వారికి గుణపాఠం చెబుతారన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం: షాకీర్ అలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పని చేద్దామని టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ మైనార్టీ సోదరులకు టిడిపి సానుభూతిపరులకు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నవంబరు 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించన నేపథ్యంలో షాకీర్ అలీ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం మైనార్టీలకు టిడిపి శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకొని, గతంలో కంటే ఎక్కువగా ప్రతి రెండు కుటుంబాల్లో ఒక కుటుంబంలో సభ్యత్వ నమోదు ఉండే విధంగా పార్టీ శ్రేణులకు కృషి చేయాలని, గతంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచనచేయని విధంగా యువనేత నారా లోకేష్ బాబు కార్యకర్తల ప్రయోజనాల కొరకు ఆలోచన చేసి వంద రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వంతో గతంలోనే రెండు లక్షల రూపాయలు కార్యకర్త క మరణిస్తే ఆ కుటుంబానికి 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా ఇచ్చి ఆ కుటుంబంలో భరోసా నింపే విధంగా వేలాది మంది కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. అదేవిధంగా నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు, అంత్యక్రియలు ఖర్చు రూ.10వేలు వర్తిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి మైనార్టీ సోదరులు సోదరీమణులు టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టి ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అదేవిధంగా మైనార్టీల అభివృద్ధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని టిడిపి ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీలకు ఎన్నో పథకాలు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేస్తూ రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైన ప్రజాస్వామ్య తమైన పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం అని ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. టిడిపి సభ్యత్వంతో ప్రతీ కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు ముస్లిం మైనార్టీల ముద్దుబిడ్డ కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా తన తండ్రి బాటలో నడుస్తూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులందరూ అండగా నిలిచి సభ్యత్వ నమోదును రాష్ట్రంలోని శ్రీకాళహస్తి నియోజకవర్గని మొదటి స్థానంలో నిలపాలని కోరారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించిన బొల్లినేని

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే నెల 8నుంచి 10వ తేదీ వరకు నంద్యాలలో జరిగే సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొనడానికి వెళుతున్న ప్లేయర్స్ నీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు ఆదివారం కలిశారు. క్రీడాకారులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి వెళ్తున్న క్రీడాకారులు బాగా ఆడి రాష్ట్రస్థాయి నేషనల్ స్థాయిలో మన జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటస్వామి, సెక్రటరీ బాలాజీ, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, పీలేరు సుధా, చిన్ని, జయరాంశెట్టి, నరేష్, పురుషోత్తం, రమేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగు తమ్ముళ్ల అనుచరులు

పొదుపు సంఘాల్లో మితిమీరిన రాజకీయం

విశాలాంధ్ర-బాలాయపల్లి: గ్రామం లోని అన్నీ పొదుపు సంఘాల గ్రూపులు ఒక చోట చేర్చి సమావేశం లో చేయాల్సిన తీర్మానం కోసం తెలుగు తమ్ముళ్ల అనుచరులు ప్లాస్టిక్ కవర్ లో పుస్తకాలు లు పెట్టుకుని పొదుపు సంఘాల వద్దకు ఇంటింటికి తిరిగిన వైనం మండలం లోని మన్నూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. నూతన విఓఎ తీర్మానం కోసం తెలుగు తమ్ముళ్ళ అనుచరులు ఇంటింటికి తిరగడం పట్ల మహిళల పొదుపు లో రాజకీయం ఏమిటని పొదుపు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యూటీఎఫ్ తొట్టంబేడు మండల కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: యూటీఎఫ్ తొట్టంబేడు మండల కమిటీ ఎంపిక ఆదివారం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా తొట్టంబేడు మండల శాఖా మహాసభ జరిగింది. అధ్యక్షులుగా వి.సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.రవికుమార్, గౌరవాధ్యక్షులుగా సుబ్రమణ్యం, కోశాధికారిగా ఢిల్లీబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల హాజరయ్యారు. వచ్చే ఏడాది జనవరి 5నుంచి 8వ తేదీ వరకు కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయిలను సన్మానించారు. స్వర్ణోత్సవ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, కె.మోహన్ బాబు, సి.వెంకటక్క, దీపిక, హేమాంబరధరరావు, శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రీజినల్ సైన్స్ సెంటర్‌లో తిరుపతి జిల్లా చెకుముకి సంబురాలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా మండలాల స్థాయిలో విజేతలైన 60 ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి 180 మంది విద్యార్థులు మరియు టీచర్లు పేరెంట్సు తో కలిపి 300 మంది హాజరైనారు. చేకుముకి జిల్లా స్థాయి పరీక్ష నిర్వహించిన అనంతరం సైన్సు సెంటర్ సందర్శన, ప్లానిటోరియం మరియు సైన్స్ మేజిక్ షోలను ఉత్సాహంగా తిలకించారు. భోజనం అనంతరం జరిగిన సభలో అతిథులతో విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు మరియు సైన్స్ పుస్తకాలు బహుకరించారు. ఈ సభలో జిల్లా ఉపవిద్యా శాఖాధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ప్రశంసించారు. రీజినల్ సైన్స్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ నెహ్రూ విద్యార్థులు దేశాభివృద్ధికి పాటు పడాలంటే శాస్త్రీయ ఆలోచనలు పెంచే ఇటువంటి కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కాలని, దీనిని ఆటంకపరుస్తున్న మూఢ నమ్మకాలను వ్యతిరేకించాలని కోరారు. పర్యావరణానికి ఆటంకమైన యుద్ధాలను నిరసించారు. ఈ కార్యక్రమములో మణికంఠ, ఫిజికల్ సైన్స్ ఫోరం మేఘనాథ్, రోటరీ క్లబ్ రవికుమార్, తిరుపతి బాలోత్సవం దామోదరం మరియు నాయకులు చెంగయ్య, రఫీ, లక్ష్మీనారాయణ మొదలగువారు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో శ్రీహరికోట స్పేస్ సెంట్రల్ స్కూల్ మరియు ప్రైవేట్ పాఠశాలలో గూడూరు శంకరయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. విజేతలైన ఈ స్కూళ్ల విద్యార్థులు నవంబర్ 9, 10 తేదీలలో విశాఖపట్నంలో జరిగే స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నున్నారు.

1న ముక్కంటి ఆలయంలో కేదారీ గౌరీవ్రతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల 1వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి కేదార గౌరీవ్రతం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎస్‌వి చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయ ప్రాంగణంలోని శ్రీకృష్ణ దేవరాయలు మండపంలో ఈ వ్రతం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వ్రతంలో మహిళా భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరుకున్నారు.

త్రాగు నీటి బోరు మోటర్ మరమ్మతుతో

ఎంబి రోడ్డులో దాహం.. దాహం..

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఎంబి రోడ్డులో త్రాగునీటి మోటార్ మరమ్మతుకు గురి కావడంతో గత మూడు నెలలుగా త్రాగు నీరు సరఫరా కావడం లేదు. దీంతో ఆ వార్డు ప్రజలు త్రాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటూ వున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎంబి రోడ్‌లో ఉన్న మోటర్ మరమత్తు కావడంతో గత మూడు నెలలుగా ప్రజలు త్రాగు నీటి కోసం నానావస్థలు పడుతున్నారు. ఒక రోజైతే పరవాలేదు కానీ గత మూడు నెలలుగా త్రాగునీరు అందకపోతే తమ పరిస్థితి ఏమిటి..? ఎలా అని ఎంబి రోడ్ వాసులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని ఆయన వార్డు ప్రజలు వాపోతున్నారు. అయితే గతంలో మున్సిపాలిటీ పరిధిలో మోటార్ మరమ్మతులు చేసిన వారికి ఒకటిన్నర లక్ష మున్సిపాలిటీ వారు బకాయి ఉండడంతో మోటార్ మరమ్మత్తు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రావడంలేదని, అందువల్ల మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క మోటార్ రిపేర్ అయినా మోటార్లు మరమ్మతు చేయడం లేదని తెలిసింది. ఇదిలా ఉంటే మోటారు మరమ్మతు చేసిన కాంట్రాక్టర్ తమకు బకాయిలు పూర్తిగా చెల్లిస్తే తామే త్రాగునీటి మోటార్‌ను మరమ్మతు చేస్తామని అంటున్నారు. దీంతో ఎంబి రోడ్డు వద్ద పాడైన అయిన మోటార్‌ను మరమ్మతు చేసే నాథుడే లేకపోయారు. దీంతో ఆ వార్డు ప్రజలు త్రాగునీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలు మాట్లాడుతూ ఇంటి పన్ను, కుళాయి పన్ను సకాలంలో కట్టించుకుంటున్నారని, మున్సిపల్ అధికారులుప్రజలు కష్టాలను పట్టించుకోక పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖా అధికారులు చర్యలు తీసుకుని త్రాగునీటి మోటార్ ను మరమ్మతు చేసి ఎంబి రోడ్డు ప్రజలకు త్రాగు నీరు అందించాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు.

దీపావళికి వీధిదీపాలు అమర్చరూ..?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని గ్రామాల్లో దీపావళి పర్వదినం సందర్భంగా మరమ్మ తులకు గురైన వీధి లైట్లు మార్పు చేసి నూతనంగా అమార్చాలని గ్రామీణ ప్రజానీకం విజ్ఞప్తి చేస్తు న్నారు. మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 222 గ్రామాలు వున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నెలల తరబడి పూర్తి స్థాయిలో వీధిదీపాలు వెలగడం లేదని పిర్యాదులు వస్తున్నాయి. పంచాయతీ అధికారులు గ్రామాల్లో వీధి దీపాలు అమార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయమై ఎంపిడిఓ అమరనాథ్ మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో వీధి దీపాలు అమార్చడానికి ఈఓ అండ్ పీఆర్థి పురుషోత్తంకు ఆదేశాలు ఇచ్చి సమస్య పరిష్కారిస్తామని వివరించారు.

కరుణిగర్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-పలమనేరు: కరుణిగర్ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. మున్సి పల్ పరిధిలోని బోరెడ్డిపల్లి కాలనీలో పలమనేరు కరుణిగర్ సంఘము ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ జ్యోతి రామలింగ స్వామి ధ్యాన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆది వారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మందిర ప్రారంభో త్సవ అనంతరం ఆయన మాట్లాడుతూ... కరుణిగర్ కులస్థులను బీసీలలో చేర్చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ నెరవేరేలా తన వంతు కృషి చేస్తానన్నారు. పలమనేరులో ధ్యాన మందిరాన్ని ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరుణిగర్ సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లే, సి.వి.కుమార్, సుధాకర్ పిళ్లే, జయశంకర్, మురళీధర్, కిషోర్ కుమార్, జ్యోతిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ లో సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్ష

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్ష లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు కళాశాల ప్రాంగణం లో నిర్వహించారని, ఈ ఆన్లైన్ పరీక్షకు 3,812 మంది నమోదు చేసుకోగా 3,734 మంది మూడురోజుల పాటు హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్స్ లో ఆన్లైన్ పరీక్షల ను నెప్టే వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్ష లలో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి 'బాలారిష్టాలు'

శిలాఫలక ఆవిష్కరణ, భూమిపూజ జరిగినా ప్రారంభం కాని పనులు

విశాలాంధ్ర-సత్యవేదు: సత్యవేడులో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి బాలారిష్టాలు చుట్టుముట్టాయి. ఏముహూర్తాన సంబంధిత ప్రజాప్రతినిధులు అడుగు పెట్టారేమోగాని టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు ఒక్క అడుగు అంటే అడుగు కదలని పరిస్థితి ఏర్పడింది. దీంతో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారింది. నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం లేకపోవడంతో ఈ ప్రాంతవాసులు వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ప్రైవేటు కల్యాణ మండపాలను ఆశ్రయిం చాలంటే అధికంగా అద్దెలు చెల్లించే పరిస్థితి దాపురించాయి. దీంతో ఇది నిరుపేద వర్గాల కుటుంబ సభ్యులకు తలకు మించిన భారంగా మారింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటి, ఇప్పటి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ చూపడం వల్ల గత ప్రభుత్వ హయాంలోని టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఇందులో భాగంగానే కళ్యాణం మండప నిర్మాణానికి రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన వారపుసంత స్థలం సర్వే నెంబరు 352/4 లో 0-52 సెంట్లు, 5లో 0-37 సెంట్లు, 6లో 0-31 సెంట్లు మొత్తం ఒక ఎకరా 20 సెంట్లు భూమిని ఆమోదిస్తూ అప్పటి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడంతో టీడీపీ అప్పగించారు. దీంతో గత ఏడాది మేలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలు వచ్చేవరకు కూడా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఇంతలో ఎన్నికలు రావడంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. కానీ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా కొనసాగిన కోనేటి ఆదిమూలం తిరిగి టిడిపిలో సీటు దక్కించుకొని విజయం సాధించడంతో ప్రస్తుత అధికారపక్షంలోనూ ఎమ్మెల్యేగా ఆదిమూలం కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో టిటిడి కళ్యాణమండపం నిర్మాణ పనులు తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో నిర్మాణ పనులకు ప్రస్తుత టిటిడి ఈవో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. దీంతో 2024 ఆగస్టులో టిటిడి ఇంజనీర్లు డిఈ భాస్కర్,ఏఈ మునిప్రసాద్ పర్యవేక్షణలో ప్రస్తుతం ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అయితే భూమి పూజ జరిగి రెండు నెలలు పూర్తయిన నిర్మాణ పనులు ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. కళ్యాణ మండప నిర్మాణానికి సంబంధించి ఒకసారి శిలాఫలక ఆవిష్కరణ, మరోసారి భూమి పూజ జరిగిన ప్రయోజనం లేకపోయింది. ఇక్కడ టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి చుట్టుముట్టిన బాలారిష్టాలు ఎప్పుడు వీడుతుందో నన్న అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా దీనిపై టిటిడి కార్యనిర్వణాధికారి శ్యామలరావు స్పందించి సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండప నిర్మాణ పనులు సత్వరం ప్రారంభించడానికి చర్యలు తీసుకొని పూర్తి చేయించడానికి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో...

పవిత్రోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు అక్టోబరు 27వ తేదీన సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. పవిత్రోత్స వాల్లో మొదటిరోజైన అక్టోబరు 28వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 29వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతితో పవిత్రోత్స వాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మ వార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఓప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ నేడు తిరుపతి జిల్లాకు రాక

విశాలాంధ్ర -తిరుపతి : ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి మరియు తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 28 ,29 తేదీల్లో తిరుపతి జిల్లాలో పర్యటించ నున్నారు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న సోమవారం మధ్యాహ్నం 01.05 గం.లకు మంత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం తిరుపతి పట్టణంలో స్థానిక కార్యక్రమా లలో పాల్గొని రాత్రి బస చేయనున్నారని, మరుసటి దినం 29 అక్టోబర్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని, అనంతరం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ముక్కంటి సేవలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి పటేల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనమ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను బాంబే హైకోర్టు న్యాయమూర్తి ఎస్ మంగేష్ పటేల్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వర స్వామి వారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వ రాలయంకు విచ్చేసిన బాంబే హైకోర్టు న్యాయమూర్తి ఎస్. మంగేష్ పటేల్‌కు ఆలయ ఏ. ఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించి, అనంతరం స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేసారు.

భవనం పైనుంచి దూకిన యువతి

విశాలాంధ్ర -తిరుపతి : ప్రేమికుల మధ్య చిన్నపాటి ఘర్షణ ప్రియురాలిని ఆస్పత్రి పాల్జేసింది. ప్రియుడితో గొడవ పడిన ప్రియురాలు మనస్థాపంలో భవనంపై నుంచి దూకేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీయ రియల్ ఎస్టేట్‌లో హేమమాలిని (23) టెలీకాలర్‌గా పనిచేస్తోంది. చంద్రగిరి మండలం ఏ.రంగంపేట చెందిన ఆనంద్ సైతం అక్కడే పనిస్తున్నాడు. వీరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. కొద్ది రోజులుగా ఇద్దరి మధ్య చిన్నపాటి వివాదాలు నడుస్తున్నాయి. శనివారం సాయంత్రం కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం హేమమాలినితో మాట్లాడేందుకు ఆనంద్ హాస్టల్ దగ్గరకు వెళ్లాడు. మూడో అంతస్తులో ఇద్దరు మాట్లాడుతుండగా ఇద్దరి మధ్య మాట పెరగడంతో హేమమాలిని హాస్టల్ భవనం మూడో అంతస్తు నుంచి దూకేసింది. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం రుయా హాస్పిటల్‌కు తరలించారు. హాస్టల్ యజమాని సిద్ధయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహ తెలియజేశారు. ఈ సంఘటన సంబంధించి సీసీ కెమెరాలు పరిశీలించి యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు

ముక్కంటి సేవలో రిటైర్డ్ ఐఏఎస్ పివి రమేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనామ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ పివి రమేష్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి కుటుంబ సభ్యులతో రిటైర్డ్ ఐఏఎస్ పివి రమేష్ విచ్చేశారు. వారికి దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో సతీష్ మాలిక్, ఏపీఆర్ఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జిల్లాను విద్యాపరంగా మెరుగైన స్థానంలో నిలుపుదాం

– నూతన డీఈఓ వరలక్ష్మి

విశాలాంధ్ర -చిత్తూరు : ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరులో విద్యాపరంగా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి పిలుపునిచ్చారు చిత్తూరు జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఆమె ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్ మోహన్ రెడ్డి , బోడే మోహన్ యాదవ్ తదితరులు డిఇఓను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, తాము కూడా అన్ని విధాల సహకరిస్తామని డీఈఓ కు తెలిపారు. డీఈవో వరలక్ష్మి మాట్లాడుతూ, విద్యాశాఖలో అధికారులు, ఉపాధ్యాయులు ,సంఘాల ప్రతినిధులు,మీడియా, విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సమిష్టిగా, సమన్వయంతో ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన, నాణ్యమైన ఫలితాల సాధనకు ఇప్పటినుంచి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. విద్యాశాఖకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు వీలైనంత త్వరలో ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇదివరకే ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం తనకుందని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు శ్రీదేవి, మునెప్ప మొదలి, పురుషోత్తం ,దేవరాజుల రెడ్డి, చంద్రన్, నరేంద్ర, గుణశేఖర్ బాలాజీ, ఢిల్లీ బాబు ,లక్ష్మీపతి, సుబ్రమణ్యం పిళ్ళై,గణేష్, తదితరులు పాల్గొన్నారు

ముక్కంటి సేవలో ఎస్ఎస్ఏ రాష్ట్ర అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టరు బి.శ్రీనివాసరావు (ఐఏఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు ఈయనకు సంప్రదా యబ ద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనా నంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత సాల పాక్షినవీన్, వంశి,భార్గవ్,ఆలయఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

జు జుట్స్ చాంపియన్ షిప్ టోర్నమెంట్లో శ్రీకాళహస్తి విద్యార్థులకు మెడల్స్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జు జుట్స్ చాంపియన్ షిప్ టోర్నమెంట్లో శ్రీకాళహస్తి విద్యార్థులు మెడల్స్ సాధించారు. జు జీట్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం స్టేట్ ఛాంపియన్షిప్స్ కవాలి పట్టణం పాతంభి రామ కళ్యాణ్ మండపంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు యశిన్ ఆధ్వర్యంలో జరిగింది. జు జట్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో చిత్తూరు జిల్లా శ్రీ కాళహస్తి చెందిన సింహపురి కరాటే అకాడమీ కోచ్ కే ధనుష్ ఆధ్వర్యంలో 4 మెడల్స్ సంపాదించారు. జోషిత్ 45 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందింది. అలాగే 42 కేజీల లితిక కేజీల గోల్డ్ మెడల్, అలాగే 28 కేజీల క్లారిస్ బ్రంజ్ మెడల్ అలాగే 28కేజీల నమస్వి బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. గెలు పొందిన విద్యార్థులకు సెక్రటరీ యసిన్ మీదుగా మెడల్స్ అందజే శారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మరిన్ని మెడల్స్ గెలుపొందాలని ఆకాంక్షించారు. సింహపురి కరాటి అకాడమీ ఆధ్వర్యంలో ఎక్కడ పోటీల్లో పాల్గొన్న కచ్చితంగా విద్యార్థులు మెడల్స్ గెలుపొందుతున్నారు. శ్రీ కాళహస్తి మండలానికి కాకుండా చిత్తూరు జిల్లాకే సింహపురి కరాటి అకాడమీ విద్యార్థులు మంచి పేరు తీసుకొస్తున్నారని అక్కడున్న ప్రజలు కొనియాడుతున్నారు. అలాగే కోచ్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. శ్రీకాళహస్తి విద్యార్థులు రాష్ట్రంలో కాకుండా దేశంలోనే అన్ని పోటీల్లో పాల్గొని మంచి మెడల్స్ సంపాదించాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.